

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 271 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 27, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగలూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# భక్తిశ్రద్ధలతో భక్తి పూజ !





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- మట్టి వినాయకులను పూజించాలి
- ప్రకృతిని కల్మషం చేయకూడదు
- హిందూ ధర్మాన్ని ఆదర్శవంతంగా నిర్వహించుకోవాలి
- ప్రభుత్వ విలువలకు ఆటంకాలను సృష్టించొద్దు
- డే అండ్ నైటు వినాయక నిర్వహణ ప్రజారక్షణలో పోలీసులే హీరోలు
- అసాంఘిక కార్యకలాపాలను దూరంగా ఉంచాలి
- మత కల్లోలాలను రెచ్చగొట్టొద్దు
- పోలీస్ అధికారుల అనుమతులు లేనిది వినాయక ఏర్పాట్లు చేయరాదు
- వినాయక నవరాత్రి ఉత్సవాలను విశ్వాసంతో కొనసాగించాలి
- రోడ్లన్నీ బ్లాక్ చేస్తూ స్టేజీలను వేస్తున్నారు కనీస నియమాలను పాటించండి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్న వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని డాక్టర్ బరిగెల శివ తన అభిమాతాన్ని వెల్లడించారు. దైవభక్తికి ప్రతీకగా తొమ్మిది రాత్రుల పాటు నిర్వహించుకోబడే వినాయక ఉత్సవాలు ఆటంకాలకు అవరోధాలకు అవకాశం కల్పించకుండా ప్రకృతి ధర్మాన్ని పాటిస్తూ నిర్వహించుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబడుతున్న వినాయక ఉత్సవాల స్టేజీలు ప్రజలకు ప్రాంతాలకు ఆటంకాలు కల్పించబడకుండా నిర్వహణ కమిటీలు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ప్రతి జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ముందస్తు జాగ్రత్తలో భాగంగా అన్ని మత పెద్దలతో సమీక్ష సమావేశాలు నిర్వహించి కమిటీ సభ్యులకు ఉన్నతమైన సూచనలు ఇచ్చినప్పటికిని వాటన్నిటిని తూచా తప్పకుండా పాటించాల్సిన వినాయక కమిటీ సభ్యులు నడిరోడ్లపై స్టేజీలు వేస్తూ రవాణా సౌకర్యాలను ఆటంకపరిచే ఒంటెద్దులను చేస్తున్నారన్నారన్నారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల ప్రకృతిని కాలుష్యాన్ని కాపాడుకునే ఆవశ్యకత

- మిగతా 2లో..

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ

3



## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

**పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు**

**పాట్నా, ఆగస్ట్26(జై భీమ్ న్యూస్):**

బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పూజ

సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక



## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

3



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# భక్తిశ్రద్ధలతో భక్తి పూజలు

మొదటి పేజీ తరువాయి

ఉంటుందని తెలిసినప్పటికిని సమాజంలో రంగులతో కూడిన వినాయకులను ఎక్కువ శాతం వినియోగంలోనికి తీసుకొస్తున్నారన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు అన్ని జిల్లాల పోలీస్ ఉన్నత అధికారులు ఆదర్శవంతంగా నిలుస్తూ మట్టి వినాయకులను పూజించడంతోపాటు ప్రజలకు కమిటీ నిర్వాహకులకు ప్రత్యేకమైన ఆదర్శంగా నిలవడానికి కేవలం మట్టి వినాయకులని మాత్రమే పూజించి కొనియాడాలని విశ్వాసాన్ని ప్రకటిస్తున్నప్పటికిని ఎక్కువ శాతం భక్తులు కలర్ వినాయకులకు ఆకర్షితులవుతున్నారన్నారు. దేశభక్తి దైవభక్తితో సమానమని తెలియజేస్తూ భగవంతుని స్వరూపాన్ని దర్శించే కాడ పవిత్రతను మరిచిపోవద్దన్నారు. అన్ని స్టేజీల వద్ద కరెంటు పోల్స్ ను కరెంటు తీగలను పరిశీలిస్తూ పర్యవేక్షిస్తూ ఏర్పాట్లను కొనసాగించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారుల సూచనలు తూచా తప్పకుండా పాటించాలని వినాయక కమిటీలను కోరినారు. రాష్ట్రవ్యాప్తంగా అడ్డగోలు చందాలు వసూళ్లకు పాల్పడుతున్నారని దానివల్ల భక్తి జీవన విధానానికి ఆటంకాలు కల్పించబడతాయన్నారు. నిజమైన దైవ భక్తులు దాతలుగా మారి వ్యక్తిగత సేవలు కొనసాగించుటకు తండోపతండాలుగా తరలిరావాలన్నారు. విశ్వాసంతో కూడిన భక్తిని కొనసాగించడంలో పైసా వ్యాపారులకు పాల్పడడం వ్యసనం లాగా భావించాల్సి ఉంటుందన్నారు. బలవంతపు చందాలు బలవంతపు వసూళ్లు సరైనది కాదన్నారు. దైవభక్తితో ఆసక్తి కలిగిన వారు చందాల రూపంలో ఏర్పాట్లను కొనసాగించుకోవచ్చు గాని పోలీస్ అధికారుల సూచనలకు విరుద్ధంగా అడ్డగోలుగా చందాలు వసూలు చేయడం దైవభక్తికి పూర్తి విరుద్ధమన్నారు. పోలీసుల నిఘా నీడలో ప్రతి వినాయక ఏర్పాటు జరగాలని తద్వారా మాత్రమే ప్రజారక్షణకు ప్రభుత్వ విలువలకు సరియైన నియమం ఉంటుందన్నారు. చాలా చోట్ల ప్రమాదాలు సంభవించడానికి అనుమతులు లేని స్టేజిలే కారణమన్నారు. డీజే లను పూర్తిగా రద్దు పరుస్తున్నట్లు పోలీసు అధికారులు పకడ్బందీగా ఉత్తర్వులు జారీచేస్తున్నప్పటికిని భక్తిశ్రద్ధలు అంటూ రోడ్లపై విచ్చలవిడి డ్యాన్సులకు పాల్పడుతున్నారన్నారన్నారు. ప్రారంభ ఏర్పాటుతో మొదలుకొని చివరి వరకు భక్తిని కొనసాగించడంలో భక్తులంతా ఐక్యరాగాలను కొనసాగించాలన్నారు. అల్లరితో కూడిన ఆటపాటలను విధ్వంసకరమైన శబ్దాలను డీజేలను ఏర్పాటు చేసుకొని ఇదే భక్తి అనుకోవడం భక్తిరూపానికి విరుద్ధమన్నారు. పెద్ద పెద్ద విగ్రహాలు నిర్మించే ముందు బహుళ జాగ్రత్తలు పాటించక తప్పదన్నారు. స్టేజి డాన్సులు మధ్యరాత్రి విధ్వంసమైన శబ్దాలతో ప్రజలకు అంతరాయాలు కల్పించొద్దని సూచించారు. సామరస్య పూర్వకంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవడం వలన ఇతర మతస్తులకు కూడా గౌరవాలు పెరిగే ఆస్కారాన్ని కల్పించాలన్నారు. సర్వ మతాలకు సామాన ప్రాధాన్యతను ఇవ్వడంలో ఎక్కడ తలొగ్గదన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదని ప్రజాభిప్రాలను గౌరవిస్తూ భక్తిశ్రద్ధలను పెంపొందించాలన్నారు. గతంలో అనేకచోట్ల అసాంఘిక కార్యకలాపాలకు చెందిన అవకాశాలకు తావిచ్చినట్లుగా తద్వారా పోలీస్ అధికారులు పలుచోట్ల చర్యలు చేపట్టినట్లు ప్రజలు భావించగా నేడు అలాంటి కార్యక్రమాలకు ఏ విధమైన అవకాశాలను దరిదాపుల్లోనికి కూడా రాని వద్దన్నారు. తాగుబోతులు చేస్తున్న అల్లర్లపై నిఘా పెట్టాలని వాటన్నిటిని నియంత్రించడంలో వినాయక నిర్వాహకులు కమిటీ సభ్యులు భక్తులు తూచా తప్పకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దైవభక్తి అనేది విశ్వాసంతో కూడినదని వాటిని అనుసరించుటలో ప్రజలకు వ్యక్తిగతమైన గౌరవం ఉండాలని దైవాదినంలో దైవ సన్నిధిలో వినాయక మండపాల్లో పూజలు నిర్వహిస్తున్న చోట్ల అవాంతరాలకు ఆకృత్యాలకు ఏమాత్రం తావివ్వకుండా స్టేజి విలువలకు స్టేజి నియమాలకు కట్టుబడి వినాయక ఏర్పాట్లు జరుపుకోవాలన్నారు. ఇంచుమించు 15 రోజులపాటు నిద్రాహారాలు మాని ప్రజల భద్రత కోసం ప్రజల ఆరోగ్యల కోసం ప్రజల విశ్వాసం కోసం ప్రజల దైవభక్తి కోసం ప్రజల శ్రేయస్సు కోసం ప్రజా సంక్షేమం కోసం వినాయక ఉత్సవాల రక్షణ కోసం అసాంఘిక శక్తుల నుండి భక్తులను రక్షించడానికి దొంగతనాలు దోపిడీలు అరాచకాలు అక్రమాలు భక్తులపై జరగకుండా పూర్తి కట్టిదిద్దమైన భద్రతను ఏర్పాటు చేయడంలో నిమగ్నమైన పోలీస్ అధికారులకు పోలీస్ సిబ్బందికి కునుకు పాటు నిద్ర లేకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు భక్తులు ప్రజలు తెలంగాణ వాదులు, మతాలకతీతంగా కులాలకుతీతంగా జాతులకు అతీతంగా సెల్యూట్ కొట్టాలన్నారు. ప్రజా విశ్వాసంతో పని చేసే పోలీస్ అధికారులను ఎల్లవేళలా గౌరవించుకుంటామని ప్రత్యక్షంగా వెల్లడించారు. వినాయక ఏర్పాట్లు భక్తిశ్రద్ధలతో జరిపించుకుంటూ వికృతమైన పనులకు అవకాశం ఇవ్వకుండా శ్రద్ధతో భక్తితో పూజలతో ఆరాధించుకొని ఆదర్శంగా నిలవాలని తెలంగాణలో వినాయక ఉత్సవాలు జరుపుకుంటున్న తెలంగాణ వాదులు తెలంగాణ సమాజానికి సూచించారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పూజ

**సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక**

**హైదరాబాద్,ఆగస్ట్26(ఆ÷-ఎన్ఎ) :**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో సుమారు 150 మట్టి వినాయక విగ్రహాలను జర్నలిస్టు సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం జరగకుండా మట్టి వినాయకులనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ప్రజలకు వినాయక చవితి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ ౖ÷ల్గ÷రెక్టర్ కె. వెంకటరమణ, సమాచారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

**ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్**
**28లోపు ముసాయిదా జాబితా ప్రకటన**

**హైదరాబాద్,ఆగస్ట్26(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మధ్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

## తిరుమల పవిత్రతలో రాజీలేదు

**భూమన తీరుపై మండిపడ్డ టిటిడి ఛైర్మన్**

**తిరుపతి,ఆగస్ట్26(జై భీమ్ న్యూస్):**

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదన్నారు. ముంతాజ్ హోటల్ వ్యవహారంపై పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది రూపాయల తితిదే నిధులు వైకాపా నేతలు మింగేశారని ధ్వజమెత్తారు. ఏడు కొండలను ఆనుకొని ఉన్న ప్రాంతాన్ని ముంతాజ్ హోటల్‌కు కేటాయించడం వైకాపా చేసిన తప్పు. పవిత్ర తిరుమలలో ముంతాజ్ హోటల్ నిర్మాణం సరికాదని చంద్రబాబు చెప్పారు. యాజమాన్యాన్ని ఒప్పించి మరోచోట 25 ఎకరాలు తీసుకునేందుకు చంద్రబాబు ఒప్పించారు. తితిదే భూములను ప్రైవేటు- సంస్థలకు ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంలో సీబీఐ విచారణ జరిపించాలని వైకాపా నేతలు అడగటం హాస్యాస్పదం. వైకాపా నేతలు డబ్బు వెదజల్లి అందరినీ కొనేందుకు అలవాటుపడ్డారు. మేం బోర్డులోకి వచ్చాక అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తున్నాం. ముంతాజ్ హోటల్‌కు భూములు ఇచ్చేందుకు అజయ్ అనే వ్యక్తిని బెదిరించారు. సాక్షాత్తూ జగనే.. అజయ్‌కు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకి పెట్టి బెదిరించారు. తిరుపతిలో నివసించేందుకు భూమన కరుణాకర్‌రెడ్డి అనర్హుడు. అతన్ని తిరుపతి నుంచి తరిమికొట్టాలని బీఆర్ నాయుడు అన్నారు. తిరుమలపై భూమలన అదేపనిగా అసత్యాలుప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## చంద్రగ్రహణం కారణంగా 7న శ్రీవారి ఆలయం మూసివేత

**తిరుమల,ఆగస్ట్26(జై భీమ్ న్యూస్):**

చంద్ర గ్రహణం కారణంగా సెప్టెంబరు 7న దాదాపు 12 గంటల పాటు- శ్రీవారి ఆలయం మూసివేయనున్నట్టు- తితిదే ఒక ప్రకటనలో తెలిపింది. సెప్టెంబరు7న రాత్రి 9.50 గంటలకు చందగ్రహణం ప్రారంభమై.. అర్ధరాత్రి 1.31 గంటలకు ముగుస్తుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబరు 8న ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. 8వ తేదీ ఉదయం 6 గంటల నుంచి శ్రీవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చందగ్రహణం కారణంగా వచ్చే నెల 7ఆదివారం ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది. అదే రోజు సాయంత్రం 3 గంటల నుంచి తిరుమలలో అన్నప్రసాద వితరణ ఉండదు. సెప్టెంబరు 8న ఉదయం 8.30 గంటలకు అన్నప్రసాదాల పంపిణీ పునః ప్రారంభించనున్నట్టు- తితిదే తెలిపింది. భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా తితిదే అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో 30వేల పులిహోర ప్యాకెట్లను సెప్టెంబరు 7న సాయంత్రం నుంచి పంపిణీ చేయన్నట్టు- అధికారులు తెలిపారు. శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న వైభోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ-1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లు, శ్రీవారి సేవా సదన్ వద్ద భక్తులకు అన్నప్రసాదం ప్యాకెట్ల అందించనున్నట్టు- పేర్కొన్నారు.



## బిజెపి అంటే చంద్రబాబు, జగన్, పవన్ !

**సిపిఐ కార్యదర్శి రామకృష్ణ ఎద్దేవా**

**ఒంగోలు,ఆగస్ట్26(జై భీమ్ న్యూస్):**

బీజేపీ అంటే బాబు (చంద్రబాబు నాయుడు), జగన్ (వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పవన్ (పవన్ కల్యాణ్) అంటూ సెటైర్లు వేశారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.. ప్రకాశం జిల్లా పర్యటనలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు విషయంలో ఆ పార్టీలపై మండిపడ్డారు.. ఇక, వైసీపీ ఆవిర్భావం తర్వాత బీజేపీకి ఒక్కసారి కూడా వ్యతిరేకంగా ఓటు- వేయలేదు.. బీజేపీ ప్రవేశపెట్టిన బిల్లులన్నింటికీ వైసీపీ ఓటు- వేసిందని దుయ్యబట్టారు.. మరోవైపు చంద్రబాబు బీజేపీకి ఒకసారి దూరమై తిరిగి దగ్గరయ్యాడని.. రాష్ట్రంలో ఉన్న టీ-డీపీ, జనసేన, వైసీపీ.. బీజేపీకి మద్దతుగా ఉన్నాయని మండిపడ్డారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో ఇండియా కూటమి అభ్యర్థికి, ఎన్డీఏ అభ్యర్థికి ఓట్లు- పడతాయి... కానీ, ఒక్క ఏపీలోనే ఎన్డీఏ అభ్యర్థికి వన్ సైడ్ ఓట్లు- వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రామకృష్ణ.. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అంటూ కొత్త నిర్వచనం చెప్పి ఆయన.. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని కించపరిచే విధంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేస్తున్నారు.. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.. మరోవైపు, ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడింది. పంటలు సాగుకి ఎరువులు దొరక్క రైతులు ఇబ్బంది పడుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్.. కేంద్రం వద్ద ఎరువులు తీసుకురాలేకపోయిందని ఎద్దేవా చేశారు.. యుద్ధ ప్రాతిపదికన రైతులకు ఎరువులు సరఫరా చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు..

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

**తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం**
**వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు**
**గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ**

**గాంధీనగర్,ఆగస్ట్26(జై భీమ్ న్యూస్):**

భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనొ పాల్గొన్నారు. భారత్ స్వావలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

## హిమాచల్‌లో మళ్లీ భారీ వర్షాలు

**ప్రమాదస్థాయిలో బియాస్ నది ప్రవాహం**

**సిమ్లా,ఆగస్ట్26(జై భీమ్ న్యూస్):**

హిమాచల్ ప్రదేశ్ పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో మనాలి పర్యాటక కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కులు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవహిస్తున్నది. లోతట్టు- ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు- నది సమీపానికి వెళ్లవద్దు అని పర్యాటకులకు అధికారులు హెచ్చరిక చేశారు.



## సంపాదకీయం

# ప్రకృతి ప్రేమే.. వినాయక పూజ !

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# వరదల్లో కొట్టుకుపోయి నలుగురు మృతి

రాయపూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో వరదల్లో కొట్టుకుపోయి నలుగురు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ వ్యక్తి ఉన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దాదాపు 40 మందితో కూడిన ఓ కుటుంబం స్థానికంగా ఓ ఆలయ సందర్శనకు వచ్చింది. తిరుగు ప్రయాణంలో వారు నడుచుకుంటూ వాగు దాటుతుండగా.. భారీ వర్షం కురిసింది. వాగులో అకస్మాత్తుగా వరద ప్రవాహం పెరగడంతో అందులోని నలుగురు కొట్టుకుపోయారు. సహాయక చర్యలు చేపట్టిన అధికారులు.. వారి మృతదేహాలను వెలికితీశారు.

# గ్రామ గ్రామాన పనుల జాతర సంబరాలు




### ఊరురా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
### లింగాల ఘనపూర్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జై భీమ్ న్యూస్ జనగామ**

ఏడాదిలో దేవాదుల పనులు పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా లింగాల ఘనపూర్ మండలంలోని కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడివెల్లి, లింగాల ఘనపూర్, నెలపోగుల, కొత్తపల్లి, వడిచర్ల, నెల్లుట్ల గ్రామాలలో 2కోట్ల 75లక్షలతో ఎస్సి కాలనీలలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలోనియోజకవర్గ ప్రజలకు సాగు నీటిపై ఒక స్పష్టమైన హామీ ఇచ్చానని, దానికి అనుగుణంగానే ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అనేక సార్లు నీటి పారుదల శాఖ అధికారులతో దేవాదుల ప్రాజెక్టుపై సమీక్షా సమావేశాలు నిర్వహించానని తెలిపారు. దేవాదుల ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో లక్షా 20వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని దానికి చేపట్టాల్సిన పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికీ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ ప్రధాన కాలువ సిసి లైనింగ్ కు 150కోట్లు మంజూరు చేయించానని అన్నారు. ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పుడు ఆ కాలువ ద్వారానే నవాబ్ పేట రిజర్వాయర్ కు నీళ్లు తీసుకురాగాలిగమని వెల్లడించారు. అలాగే అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద 38వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలలో 18వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. మొట్టమొదటి సారిగా జీడికల్ దేవస్థానం చెరువుకు గోదావరి జలాలు తీసుకు వచ్చానని అన్నారు. గండి రామారం కుడి కాలువ ద్వారా 5వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు 26కోట్లతో చేపట్టిన పనులు పూర్తి అయ్యాయని ఈ నెల 29 లేదా 30న లిఫ్ట్ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్యాకేజీ 6 ఫెజ్ 3 ద్వారా నాలుగు నియోజకవర్గాలలో 80వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని దీనిని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి 1015కోట్ల తో ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే మంజూరు వస్తుందని వివరించారు. ఏడాదిలోపు ఈ పనులన్నీ పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని, నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని దేవాదులకు 4వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఈ రోజు 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో, ఉత్తమ్ కుమార్ రెడ్డిల సహకారంతో అన్ని పనులకు మంజూరు తీసుకువచ్చానని త్వరలోనే పనులన్నీ పూర్తి చేస్తానని తెలిపారు. వారంరోజులలో నవాబ్ పేట రిజర్వాయర్ నుండి కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేస్తామని రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏది ఏమైనా రైతుల పంట పొలాలను కాపాడే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. లింగాల ఘనపూర్ మండలంలోని 14గ్రామాలలోని ఎస్సి కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి 2కోట్ల 75లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని ఈ రోజు పనులకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని తెలిపారు. నెల రోజుల్లో పనులన్నీ పూర్తి చేసుకొని ప్రారంభించుకుందామని అన్నారు. నియోజకవర్గానికి ఎస్డీఎఫ్ ద్వారా 10కోట్లు, ఈజీఎస్ కింద 14కోట్లు, ఎస్సీపి కింద 14కోట్లు మంజూరు అయ్యాయని అందులో లింగాల ఘనపూర్ మండలానికి ఎస్సీపి 2కోట్ల 75లక్షలు, ఈజీఎస్ 2కోట్ల 24లక్షలు, ఎస్డీఎఫ్ కోటి 60లక్షలు వచ్చాయని తెలిపారు. వీటితో పాటు జనగామ నుండి జీడికల్ వరకు బిటీ రోడ్డు నిర్మాణానికి 8కోట్లు మంజూరు అయ్యాయని ఆ పనులు కొనసాగుతున్నాయని త్వరలోనే పూర్తి అవుతాయాని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి లింగాల ఘనపూర్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని, దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్, పీఆర్ డీఈ, ఎంపిడివో, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

### ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
### ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
### ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
### మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
### పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

**కరీంనగర్,ఆగస్ట్26(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# దమ్మున్న ఈవో దడ పుట్టిస్తున్నాడు

### సామాన్య భక్తుల శ్రేయస్సే లక్ష్యంగా ప్రణాళికలు
### ఈవో స్వయం పర్యావేక్షణలో పక్క శాఖల్లో గుబులు
### శాఖపరమైన చర్యలపై రవ్వంత కనికరం చూపట్లేదు
### దైవాంశ సంభావనకు ఈవోయే దర్పణం
### అక్రమార్కుల గుండెల్లో గుండెపోటు దడలేపాడు
### ఆదర్శవంతమైన పాలనతో పాటు అన్నీ తానై విజృంభిస్తున్న నవీన యోధుడు
### మహేష్ గుణంలోని రక్షణ రూపకల్పనతో రఫ్ఫాడిస్తున్నాడు
### వామ్మో ఉన్నతాధికారి సేవలింత ఉన్నతంగా ఉన్నాయని సామాన్యులు బ్రహ్మరథం పడుతున్నారు
### భక్తులసేవపై తనకున్న మక్కువే రాజ సింహాసనున్ని చేస్తుంది

**కాళేశ్వరం, (జై భీమ్ న్యూస్)**



సామాన్య భక్తుల రక్షణే ధ్యేయంగా పనిచేసే ఉన్నతాధికార్కైనా దైవాంశ సంభూతునితో సమానం. మాతృపిత సమాన సంరక్షలుగా కీర్తి ఘటిస్తున్న ప్రత్యేక అధికారి ఎవరంటే గర్వంగా చెప్పుకునే దేవాదాయ శాఖలోని కాళేశ్వరం ఈవో మహేష్ దానికి సాక్షాత్తు దర్పణం.ఒకశాఖలో పనిచేసే ఉన్నతాధికారి తన శాఖలోనే విమర్శల పాలవుతున్న తరుణంలో తనలోని నిష్ణాతుని ప్రదర్శనతో పక్క శాఖలోని అవినీతి, అక్రమార్కులకు సహితం వెన్నులో వణుకుపుట్టిస్తు గుండెల్లో దడలేపడమే కాకుండా సామాన్య భక్తులకు ఏ స్థాయిలో సేవ చేయగలమో కండ్లకద్దినట్లు నిరూపించి చూపిస్తున్నారు.దేవాదాయ శాఖలో గ్రేడ్ 1 ఈవో మహేష్ పేరు ప్రఖ్యాతులు పొందగలుగుతున్నారంటే సామాన్యమైన విషయం కాదు.సామాన్య భక్తుల రక్షణే లక్ష్యమని తెలిపి నిరూపిస్తున్నాడు.పంటచేలలోని కలుపు మొక్కలను ఏరివేసి రైతులు పంటలను కాపాడుకుంటున్న రీతిగా తన శాఖలోని సొంత అధికారులపై శాఖపరమైన చర్యలు చేపట్టి పక్క శాఖల (పంటలలోని కలుపు మొక్కలకు) అక్రమ అవినీతి అధికారులకు భయం పుట్టించారు.మన మంది అని తేడా లేకుండా సమిష్టి న్యాయం దిశగా ఈవో మహేష్ దూసుకెళ్తున్నారు.అవినీతి అక్రమ అధికారులపై సమాచారం సేకరింపజేస్తూ న్యాయ పునర్వ్యవస్థీకరణ కొరకు రూపకల్పన చేస్తున్నట్లు సామాన్య భక్తులు విశ్వాసం వ్యక్తపరుస్తున్నారు.శాఖలో ఉన్న ఆశాఖ నిర్వీర్యానికి గురి కావడమే కాకుండా సామాన్యుల హక్కులను హరించి వేయగలదని భావించిన ఈవో ప్రతి శాఖపై తన నిజాయితీ కొరలవిశ్వరూపం ప్రదర్శింపబోతున్నందుకు సామాన్య భక్తులు జేజేలు కొడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.తన ఉన్నత ఆలోచనకు ఏమిచ్చి రుణం తేల్చుకోగలమంటూ కేవలం నిరుపేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకోవడమే కాకుండా తన ప్రత్యేక మార్కు పొందుపరచబడే విధంగా సేవలు కొనసాగిస్తుండడం యావత్ తెలంగాణ గర్వించదగ్గ విషయం.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# చైన్ స్నాచర్ ఆటకట్టించిన వరంగల్ కమిషనరేట్ పోలీసులు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్మానుష్య ప్రదేశాల్లో రోడ్లపై ఒంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా వారి మెడల్లో చైన్ స్నాచింగ్‌లతో పాటు ద్విచక్రవాహన చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి సూమారు 23లక్షల 50వేల రూపాయల విలువ గల 237గ్రాముల బంగారు పుస్తెల తాళ్ళు, గొలుసులు, మూడు ద్విచక్ర వాహనాలు, పదివేల రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం, దామెర ప్రాంతానికి చెందిన మంతుర్తి హరీష్(29), ప్రస్తుతం హన్మకొండ రెడ్డి కాలనీలో అద్దె ఇంటిలో నివాసం వుంటున్న నిందితుడు డిగ్రీ వరకు చదువు పూర్తి చేసిన ఓ సిమెంట్ కంపెనీలో క్వాలిటీ టెక్నిషన్‌గా హైదరాబాద్‌లో పనిచేసేవాడు ఇదే క్రమములో మొదటగా ఈ ఏడాది ఇదే సిమెంట్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న సహోఉద్యోగి ఇంటిలో బంగారు గోలుసు చోరీకి పాల్పడి దానిని స్థానిక మణిప్పురం గోల్డ్ లోన్ కంపెనీలో తాకట్టు పెట్టగా వచ్చిన డబ్బుతో నిందితుడు జల్సాలు చేసేడు. ఈ సంఘటలో నిందితుడుని స్థానిక నెరెడ్‌మెట్ పోలీసులు ఈ ఏడాది అరెస్టు చేసిన జైలుకు తరలించారు. బెయిల్‌పై విడుదలైన నిందితుడిలో ఏలాంటి మార్పు రాకపోగా తన జల్సాలకు అవసరమైన డబ్బు తన వద్ద లేకపోవడంతో నిర్మానుష్య ప్రదేశాల్లో ఒంటరిగా రొడ్డుపై వెళ్తున్న మహిళల మెడలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేద్దామనుకున్న నిందితుడు ముందుగా చైన్ స్నాచింగ్ చేసేందుకు ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి వెళ్ళి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం పది చైన్ స్నాచింగ్‌లు, మూడు ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, అలాగే సుబేదారి, కాజీపేట,హసన్‌పర్తి, కమలాపూర్, కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడగా, హన్మకొండ, హసన్‌పర్తి, సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిందితుడు మూడు ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడటం జరిగింది. ఈ వరుస చైన్ స్నాచింగ్ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు క్రైమ్స్, హన్మకొండ ఏసిపిల అధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని గుర్తించిన పోలీసులు పక్కా సమచారంతో ఈ రోజు ఉదయం పోలీసులు ఉదయం యాదవ్‌నగర్ క్రాస్ రోడ్డు వద్ద వాహన కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో చోరీ చేసిన బంగారు గోలుసులను విక్రయించేందుకు అనుమానస్పదంగా చోరీ చేసిన ద్విచక్ర వాహనంపై వస్తున్న నిందితుడుని రొడ్డుపై తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి తప్పించుకొని పారిపోతున్న నిందితుడుని పోలీసులు పట్టుకొని తనిఖీ చేయగా నిందితుడి వద్ద బంగారు గొలుసును గుర్తించిన పోలీసులు నిందితుడిని పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహన చోరీలను అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో అతను నివాసం వుంటున్న అద్దె ఇంటి నుండి పోలీసులు మిగితా చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడుని పట్టుకొవడంలో ప్రతిభ కబరిచిన క్రైమ్స్ డిసిపి గుణశేకర్, క్రైమ్స్ ఏసిపి సదయ్య, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, కెయూసి, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, రాఘవేందర్, ఏఏఓ సల్మాన్ పాషా,సి.సి.ఎస్ ఎస్.ఐ లు రాజ్‌కుమార్, శివకుమార్, హెడ్‌కానిస్టేబుళ్ళు అంజయ్య,జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేకర్,రాములు,నగేష్‌లతో కెయూసి పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# వరంగల్ నగరంలోని వర్షం ముంపుకి గురవుతున్న కాలనీల సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయాలి

**మంద సంపత్ సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



31వ డివిజన్ దీన్ దయాల్ నగర్ లో దూడపాక రాజేందర్, ఆలకుంట మల్లయ్య ఆధ్వర్యంలోస్థానిక సమస్యలు సర్వే బృందంతో మసీద్ ఏరియా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సర్వే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ పాల్గొని మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలో 66 డివిజన్ లలో అతిపెద్ద నైన ఎక్కువ జనాభా ఉన్న మురికివాడగా 31వ డివిజన్ దీన్ దయాల్ నగర్ కార్పోరేషన్ రికార్డులో ఉంది. కానీ ఇప్పటికీ కొద్దిపాటి వర్షం కురిసిన ముప్పుకు గురవుతూనే ఉన్నది గత 30 సంవత్సరాలు గా అక్కడ నివసిస్తున్న ప్రజలందరూ గుడిసెలు వేసుకొని పక్కా గృహాలు నిర్మించుకొని ఇంటి పన్ను, నల్ల పన్ను, ప్రభుత్వ పన్నులుఅన్నింటిని చెల్లిస్తూ అక్కడ నుండే వారి యొక్క జీవనోపాధిని గడుపుతూ జీవిస్తున్నారు. కానీ ఇంటి నెంబరు ఉన్నప్పటికీ పట్టా సర్టిఫికెట్ లేదు అనేక రకాలసాకుతో బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగింది. కొంతమంది అధికారులకు ఆర్థిక సహకారం చేస్తే కొన్ని మాత్రమే ఇంటి పన్నులు రెగ్యులరేషన్ అయినవి మిగతా ప్రజలకి హౌస్ హోల్డర్ పేరుతో యజమాని పేరు లేకుండా ఉన్నాయి కాబట్టి 58, 59 జీవో ప్రకారం గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ నిబంధన ప్రకారం రిజిస్ట్రేషన్, పట్టా కోసంసుము రుసుము చెల్లించి ఉన్నారు. కార్పొరేషన్, మరియు మండల కార్యాలయంలో, పాలకవర్గంలో అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్న ప్పటికీ రెవెన్యూ పట్టా సర్టిఫికెట్ ఇవ్వకపోవడం సరైనది కాదు అని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా చెరువు శిఖరం అనే సాకుతో ఎన్ని రోజులుగా అభివృద్ధి లేకపోవడం ప్రజల ఆందోళన, పోరాటాల,ఫలితంగా రోడ్లు, డ్రైనేజీ నిర్మించిన వారికి కావలసిన రెవెన్యూ సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారులు పాలకవర్గం విఫలమైందని ఆయన అన్నారు ఇప్పటికైనా చెరుశిఖం జీవో కన్వర్షన్ చేసి అసెంబ్లీలో తీర్మానానికి పెట్టి ఇరిగేషన్ పారకం, పంటలు, లేదు కాబట్టి నివాసగృహాల రెగ్యురేషన్ పట్టాల మంజూరు కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందేలా చూడాలని ఆయన కోరారు లేనియెడల కాలనీ ప్రజల అందరిని కలుపుకొని ఆందోళన పోరాటాలని ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నేత గాని భారతి, కార్యకర్తలు, పార్టీ సభ్యులు, సుధా మల్ల సరిత, మేడం సరోజన, వసంత, మాదారపు లలిత తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

**ఆలయ ఈఓ రామల సునీత**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణా, హైదరాబాదు ఆదేశముల మేరకు పర్యావరణ నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) వారి సౌజన్యంతో మంగళవారం ఉదయం దేవాలయమును సందర్శించిన భక్తులకు మట్టితో చేసిన గణపతి ప్రతిమలు ఈఓ రామల సునీత, అర్చకులు, సిబ్బంది వితరణ చేశారు. కమీషనర్, దేవాదాయ శాఖ వారి ఉత్తర్వుల ప్రకారం భక్తుల కాలక్షేపమునకు దేవాలయములో గడ్డం సుదర్శన్ బృందం గరుడాచల నాటకం చెంచులక్ష్మి చిందు యక్షగాణం ప్రదర్శించారు. అనేక మంది భక్తులు వీక్షించారు. మంగళవారం పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ విజయ్ కుమార్, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షించుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఐ.పి.ఎస్**



**జై భీమ్ న్యూస్ వరంగల్**

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టితో చేసిన గణపతి విగ్రహాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ రసాయనలతోని తయారుచేసిన గణేష్ విగ్రహాల ద్వారా వాతావరణం కాలుష్యం అవడంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని రాబోవు తరాల వారికి స్వచ్ఛమైన వాతావరణ అందించేందుకుగాను మనవ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు చేద్దామని తెలపడంతో పాటు పోలీస్ కమిషనర్ సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు తో పాటు ఏసీపీలు జితేందర్ రెడ్డి, వెంకటేష్, నాగయ్య, సురేంద్ర, ఆర్ఐలు సతీష్, శ్రీధర్, స్వర్జన్ రాజు ఆర్ఎస్ఐ శ్రవణ్ తో పాటు పరిపాలన విభాగం సిబ్బంది ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలుశిక్ష పరువురికి జరిమాన

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే.సుజాత**

**వరంగల్ జై భీమ్ న్యూస్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, ఆర్. ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ, టీ. సత్యనారాయణ ఏసీపీల పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన (32) మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా ఇస్లావత్ సురేష్ (25) తండ్రి బాలు అప్పరాజి పల్లి గూడూరు, మహబూబాబాద్, తంగెల గాజు(19) తండ్రి రామచంద్రు ఆత్మకూరు, హన్మకొండలకు 2రోజుల జైలు శిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగత (30) మంది వ్యక్తులకు 42,100/- రూపాయల జరిమానా విధించారు. అనంతరం డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (03) వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 2500/- రూపాయల జరిమానాన విధించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే.సుజాత తెలిపారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**శాయంపేట తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మండలంలోని వివిధ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల తహసీల్దార్ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని, అందులో ఎన్నిటిని ఆమోదించారని, ఎన్ని దరఖాస్తులు తిరస్కరణ అయ్యాయని తహసీల్దార్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఏ ఏ కారణాల చేత తిరస్కరణ అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తిరస్కరణ అయిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులపై విచారణ చేయాలని, ఏయే ఆధారాలతో భూమిపై ఉన్నారనే వివరాలను విచారించాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని, ప్రతిరోజు పురోగతి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి

డాక్టర్ గడ్డం కృష్ణయ్య

హన్మ కొండ జిల్లా జై భీమ్ న్యూస్



వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డాక్టర్ గడ్డం కృష్ణయ్య తెలియజేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ టీచర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఒక బుద్ధి జీవుల సమూహంగా దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ గా కృషి చేస్తామని తెలియజేసినారు. దేశంలో రాష్ట్రంలో వివిధ విద్యాసంస్థలలో వెనుకబడిన తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడానికి వాటి పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఒక బలమైన అసోసియేషన్ గా భవిష్యత్తులో పనిచేస్తామని తెలియజేసినారు. 44 మంది కార్యవర్గంతో కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ టీచర్స్ అసోసియేషన్ ని ఏర్పాటు చేశాం ఆగస్టు 30 శనివారం నాడు మానవీయ శాస్త్రాల భవనంలో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ తండు నాగయ్య ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బ్రహ్మయ్య, ట్రెజరర్ గా డాక్టర్ బి సతీష్, ఇతర కార్యవర్గ సభ్యులుగా వివిధ హెూదాలలో డాక్టర్ రాధిక డాక్టర్ సునీత డాక్టర్ కవిత డాక్టర్ విజయకుమార్ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ డాక్టర్ బూర శ్రీధర్ డాక్టర్ శ్యాంసుందరా చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కార్యవర్గానికి కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ బీసీ సెల్ మాజీ డైరెక్టర్ ఆకుతోట శ్రీనివాస్ బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు అభినందనలు తెలియజేసినారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో కూడా బీసీలకు జనాభా ప్రాతిపదికన 56 శాతం పరిపాలన పదవులు కేటాయించాలని కార్యవర్గం తీర్మానం చేసింది

## ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన చికిత తానిపర్తి

అభినందించిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

కెనడాలో జరుగుతున్న ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అండర్ 21 కేటగిరీ ఫైనల్ లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్‌పై విజయం సాధించి స్వర్ణం చేజిక్కించుకుని చికిత వరల్డ్ చాంపియన్‌గా నిలవడం దేశానికే గర్వకారణమని అన్నారు. ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, లక్ష్యాన్ని సాధించాలన్న చికిత సంకల్పం యువతీ యువకులకు స్ఫూర్తిదాయమని అన్నారు. ఆటుపోట్లను తట్టుకుంటూ గ్రామీణ ప్రాంతం నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆర్చరీలో రాణించిన చికిత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. చిన్ననాటి నుంచి చికితలోని ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

## కే.యూ బీ.టెక్ నూతన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో 2025 - 26 విద్యా సంవత్సరం లో బి.టెక్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యార్థిని లకు ఆగష్టు 28 వ తేది (గురువారం) ఉదయం 10.00 గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో, ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తునట్టు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, విశిష్ట అతిదిగా వరంగల్ ని.ఐ.టి. ఆచార్యులు, ఆచార్య ఎం. శైలజ కుమారి, గౌరవ అతిధులు గా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఇంజనీరింగ్ విభాగ ల డీన్ ఆచార్య ఎం. సదానందం విచేస్తారని కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యక్రమ అద్యక్షులు డాక్టర్ కే. భిక్షాలు ఒక ప్రకటనలో తెలిపారుఈ కార్యక్రమం లో బి.టెక్ మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యార్థినిలు, వారి తల్లి తండ్రులు పాల్గొంటారని, ఎం. వేణుగోపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారని, కన్వీనర్ గా కే. వాణిశ్రీ, ఇంచార్జ్ గా డాక్టర్ ఎన్. వీణా ఉంటారని అయన అ ప్రకటనలో తెలిపారు.

## కే.యూలో మూడు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ కళాశాల అద్వర్యం లో మూడు రోజుల కార్యశాల ఆగష్టు 28 (గురువారం) నుంచి ఆగష్టు 30 (శనివారం) వరకు "డేటా డ్రివెన్ టీచింగ్ బిజినెస్ అనలటిక్స్ అండ్ పవర్ బి.ఐ. ఫర్ ఎద్యుకేటర్స్ (డేటా డ్రైవన్ టీచింగ్ " బిజినెస్ ఎనాలిటిక్స్ అండ్ పవర్ బై ఫర్ ఎడ్యుకేటర్స్)" అనే అంశం పై నిర్వహిస్తునట్టు, మొదటి రోజు ప్రారంభ సమావేశం కళాశాల సెమినార్ హాల్ లో మద్యాహ్నం 2.00 గంటలకు ప్రారంభిస్తునట్టు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి విచేస్తారని, గౌరవ అతిధులు గా డీన్, ఆచార్య రాజేందర్ కట్ల, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు ఆచార్య పి. వరలక్ష్మి, సుబేదారి, పి.జి.కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నరసింహ చారి విచేస్తారని కళాశాల ప్రిన్సిపాల్, కార్యశాల అధ్యక్షురాలు ఆచార్య పి. అమరావేణి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి వరంగల్ ఎన్.ఐ.టి. మానేజ్మెంట్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ తంగేడ, హైదరాబాద్ టాలీ కార్పొరేట్ ట్రైనర్ అలోక్ కుమార్ సింగ్, నిజామాబాద్, తెలంగాణా యూనివర్సిటీ, కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్రీనివాస్ రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తారని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## మట్టి విగ్రహాలను ప్రతిష్టిద్దాం : ఆకుల రాజేందర్



జై భీమ్ న్యూస్ హన్మకొండ



టీ.ఎన్.జి.ఓస్. యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని టీ.ఎన్ జి. ఓస్ భవన్ వద్ద వినాయకుని మట్టి విగ్రహాలను ఉద్యోగులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలుగకుండా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని విగ్రహాలను ప్రతిష్టించుకొని పూజలు చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కోశాధికారి పనికెల రాజేష్,జిల్లా నేతలు సురేష్,రాజేష్ ఖన్నా,అశోక్, పృథ్వి, శ్రీనివాస్, సునీత, రాజేశ్వర్ రెడ్డి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కే.యూ లో మట్టి వినాయకుల ప్రతిమలను పంచారు




జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం బయో టెక్నాలజీ యూనిట్ అద్వర్యం లో కాంపస్ లో 55 మట్టి గణపతులను, గణపతి పూజ లో వాడె 21 రకాల పత్రీ, వాటి శాస్త్రీయ నామం, వాటి ఉపయోగాలు, పర్యావరణ అవగాహనా వివరాల తో కూడిన పంప్లేట్ వితరణ చేసినట్టు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, కాంపస్ లోని వివిధ విభాగాలు, కార్యాలయాలలో, ఆఫీస్ లలో మట్టి గణపతులను పంచారు, పర్యావరణ పరిరక్షణలో పండుగల ను పర్యావరణహితం గా జరుపుకోవాలి అని, ప్రకృతి కి అనుసందనించే విధంగా పండుగల నిర్వహణ లో అవగాహనా కల్పించటం లో జాతీయ సేవా పథకం వాలంటీర్ లు ముందు ఉండటం అబినందనియం అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల అన్నారు, ఈ కార్యక్రమం లో పరిక్షల విభాగ అదనపు నియంత్రణ అధికారులు డాక్టర్ తిరుమల దేవి, డాక్టర్ పి.వెంకటయ్య, డాక్టర్ బి.ఎస్. ఎల్. సౌజన్య, జాతీయ సేవా పథకం బయో టెక్నాలజీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి.రాధిక, వాలంటీర్ లు పాల్గొన్నారు.

## కే.యూ ఇంజనీరింగ్ విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై ఓరియంటేషన్ ప్రోగ్రాం

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కె.యు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో (కో ఎడ్యుకేషన్) మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ లో భాగంగా, విద్యార్థులకు "సైబర్ సెక్యూరిటీ" పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైబర్ క్రైమ్ విభాగం నుండి ఎసిపి గిరి కుమార్, ఎ. ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కె. అనితా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల నివారణ, సురక్షితమైన ఇంటర్నెట్ పద్ధతులు, ఆర్థిక మోసాలను నివారించడానికి చర్యలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎ.సి.పి. గిరి కుమార్ విద్యార్థులు సైబర్ భద్రత గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు, డిజిటల్ ప్రపంచంలో సరైన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల తమను తాము మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా రక్షించుకోవచ్చని నొక్కి చెప్పారు. డాక్టర్ కె. అనితా రెడ్డి విద్యార్థులు సామాజికంగా అవగాహన కలిగి, బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని ప్రోత్సహిస్తూ ఒక సంక్షిప్త సందేశాన్ని అందించారు, నేటి వారి చర్యలు సురక్షితమైన రేపటిని రూపొందిస్తాయని వారికి గుర్తు చేశారు. కె.యు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు, అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.




## పాత్‌ఫైండర్ స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు



ఐనవోలు, (జై భీమ్ న్యూస్)

ఐనవోలు మండల కేంద్రంలో పాత్ ఫైండర్ పాఠశాలలో బుధవారం వినాయక చవితి సందర్బంగా ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి గణపతి పూజలో పాల్గొని, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భం లో విద్యార్థులకు వినాయకుని మహిమ, పర్యావరణహిత విగ్రహాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు,ప్రిన్సిపాల్ సుభానోద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

## మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి

జై భీమ్ న్యూస్ వరంగల్






ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మట్టి వినాయక విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, నీటి కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, నిమజ్జనం తర్వాత ఎక్కువ కాలం నీటిలో కరగకుండా ఉండటం వలన నీటి కాలుష్యంతో జలచరాలకు హాని కలుగుతుందని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఏవో విశ్వ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# హనుమకొండ సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులో న్యాయ సేవల క్లినిక్





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ వడ్డేపల్లి లోని సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్‌లో న్యాయ సేవల క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది. ఈ న్యాయ సేవల క్లినిక్ లను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాలలో ఒకేసారి వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఈ వర్చువల్ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి సామ్ కోషి, హైకోర్టు న్యాయమూర్తి కే.లక్ష్మణ్ వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు డాక్టర్ కే పట్టాభి రామారావు వి.బి. నిర్మలా గీతాంబ మరియు వరంగల్, హనుమకొండ జిల్లాల ఇతర న్యాయమూర్తులు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్య శ్రీ, మాజీ సైనికులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాలలో ఈ న్యాయ సేవలు క్లినిక్లను సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ న్యాయ సేవలకు క్లినిక్లను రక్షణ సిబ్బంది, మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగపరచుకొని ఎటువంటి హక్కులను కోల్పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మాజీ సైనికులు, మాజీ ఉద్యోగులు వారికి ఎదురైన భూతగాదా, కుటుంబ సంబంధిత మరియు ఇతర క్రిమినల్, సివిల్ సంబంధ విషయాలలో ఎటువంటి న్యాయ సహాయం కావాలన్ననూ న్యాయ సేవల క్లినిక్లను సందర్శించి సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలాగీతాంబ, డాక్టర్ పట్టాభిరామరావు మాట్లాడుతూ "ఈ న్యాయ సేవల క్లినిక్ లో శిక్షణ పొందిన ప్యానెల్ న్యాయవాది మరియు పారా లీగాల్ వాలంటీర్లు ఇందిరా వైశాలి, వై.హనుకాంత్" సేవలను అందిస్తారని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# బిహార్‌లో రానున్నది ఇండియా కూటమే : డాక్టర్ కడియం కావ్య





**జై భీమ్ న్యూస్ బీహార్**

బీహార్ సుపాల్‌లోని నిర్వహించిన ఓటర్ అధికార యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ అధికార్ యాత్ర లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీతో కలిసి వివిధ రాష్ట్రాల మహిళా ఎంపీల బృందంతో డాక్టర్ కడియం కావ్య యాత్రలో పాల్గొన్నారు. అక్కడి ప్రజలతో ఎంపీ మమేకమై వారి సమస్యలను, అక్కడ మారుతున్న రాజకీయ వాతావరణాన్ని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మాకు ఉద్యోగాలు కావాలి, కానీ ప్రభుత్వం మమ్మల్ని మోసం చేస్తోందని అక్కడి యువత తెలిపారు. ఒక ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ నితీష్ ప్రభుత్వంపై విశ్వాసం పోయిందని ఇప్పుడు కొత్త మార్పు కావాలి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బీహార్ లో నితీష్ కుమార్-బీజేపీ పాలనతో ప్రజలు విసిగి పోయారన్నారు. ఉద్యోగాలు లేక, వలసలు పెరిగాయన్నారు. ఇప్పుడు ఓటర్ లిస్ట్ నుంచి పేర్లు తొలగించడం వల్ల ప్రజల్లో ఆగ్రహం పెరిగిందని స్పష్టం చేశారు. ఈసారి ప్రజలు ఇండియా కూటమి వైపు చూస్తున్నారని అని ఎంపీ పేర్కొన్నారు. ప్రజల సమస్యలు విని, వాటికి పరిష్కారం చూపే ప్రభుత్వం ఒక్క ఇండియాకుటమికే సాధ్యమని ఎంపీ స్పష్టం చేశారు. అందుకే బిహార్ ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారు అని తెలిపారు.

# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి**

**పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి**

**అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించవచ్చు**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ఎంజీఎం ఆసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖి చేశారు. ఆసుపత్రిలోని ఓ పి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చారు, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది రోగులు వస్తున్నందున దానికనుగుణంగా త్వరితంగా సేవలు అందేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆసుపత్రులు అవసరమయ్యే మందులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగుల సౌకర్యార్థం ఫార్మసి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ మెడిసిన్ విభాగ డాక్టర్లు అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం జి ఎం పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటుచేసి అన్ని విభాగాల వార్డ్ ల వద్ద ప్రదర్శించాలని అన్నారు. అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించి వైద్యానికి చికిత్సకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ ఎఫ్ ఆర్ సి ద్వారానే హాజరు ఖచ్చితంగా వేయాలని అన్నారు. సమయపాలన పాటిస్తూ రోగులకు మానవతా దృక్పథంతో, అంకితభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా సమష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డెంగ్యూ, సీజనల్, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ఓపిలో ఎక్కువమంది పేషంట్లు వస్తున్నందున వారిని త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సంఖ్య పెంచడం లేదా షిఫ్టుల వారిగా డాక్టర్లను ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులకు సూచించారు. ప్రతిరోజు ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్య సేవల నివేదిక విధిగా పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో అన్ని విభాగాల వద్ద ఏర్పాటుచేసిన 20 ఫిర్యాదుల పెట్టె (కంప్లైంట్ బాక్స్)లలో పేషేంట్లు వేసిన ఫిర్యాదులను డాక్టర్ల సమక్షంలో తెరచి ఆయా సమస్యలు లేకుండా చూడాలని, డబ్బులు అడిగిన సెక్యూరిటి గార్డు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, నర్సుల సేవలపై వచ్చిన ఫిర్యాదులను హెడ్ నర్స్ చే చదివించి సంబంధిత పై తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని వర్క్ షాప్ ప్రాంతంలో ప్రైవేట్ దుకాణాల వెండింగ్ జోన్ ఏర్పాటుకు కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. క్యాజువాలిటీకు అత్యవసరంగా పేషెంట్లకు తీసుకురావడానికి, తిరిగి వెళ్ళుటకు ఒకే దారి ఉన్నందున ప్రత్యామ్నాయంగా క్యాజువాలిటీ ముందు భాగంలో దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.వర్షాల వల్ల క్యాజువాలిటీకు వచ్చే రహదారిపై గుంతలను పరిశీలించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి తక్షణమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కింగ్ జోన్ కు కూడా ప్రతిపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, ఆర్ ఎం ఓ లు అశ్విన్ కుమార్, శశి కుమార్, వసంత్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# జంతు వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని చట్టవిరుద్ధంగా నిర్మించారు : వరుణ్





**బెంగళూరు జై భీమ్ న్యూస్:**

జంతు వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని పర్యావరణానికి హానికరం మరియు అంటువ్యాధులకు కారణమవుతుందని పేర్కొంటూ స్థానికులు మరియు బిదరహళ్లి బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. నియోజకవర్గంలోని కన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బండే హొసూర్ సమీపంలో బనా ఎకో వర్క్స్ కొత్తగా నిర్మించిన జంతు వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని నిరసనల మధ్య స్థానిక ఎమ్మెల్యే మంజుల అరవింద్ లింబావాలి ప్రారంభించారు. ఇంతలో, మాజీ మంత్రి అరవింద్ లింబావలి మరియు ప్రారంభోత్సవానికి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా నిరసన జరుగుతున్న సమయంలో పోలీసులు జోక్యం చేసుకుని ఉద్రిక్త పరిస్థితిని శాంతింపజేశారు. నిరసనకు నాయకత్వం వహించిన ల్యాండ్ ట్రిబ్యునల్ సభ్యుడు వరుణ్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూమిలో జంతు వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని చట్టవిరుద్ధంగా నిర్మించబడిందని అన్నారు. ఇక్కడి పర్యావరణం మరియు నీరు కలుషితమయ్యాయి. ఇక్కడి ప్రజలు వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ జంతు వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్‌ను నిర్మించడం సముచితం కాదు, ఎందుకంటే ఇది అంటువ్యాధులను వ్యాప్తి చేస్తుంది,మరియు అనారోగ్యానికి గురి అవుతారు. దీనిని ఆపకపోతే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ల్యాండ్ ట్రిబ్యునల్ సభ్యుడు వరుణ్ అన్నారు. మాజీ మంత్రి అరవింద్ లింబావలి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల్లో రాజకీయాలు ఉండకూడదని, మంచి పనులకు మద్దతు ఇవ్వాలని, పక్కనే బిబిఎంపి అశాస్త్రీయంగా పారవేస్తున్న వ్యర్థాల యూనిట్‌ను ఆపడానికి పోరాటంలో నాతో చేరాలని, మిటగానహళ్లిలో చెత్తను వేయడం ద్వారా రోడ్డు, సరస్సు మరియు తాగునీటిని దెబ్బతీసి ఇవన్నీ సరిచేయడానికి బిబిఎంపి వెంటనే జరిమానా పన్ను చెల్లించాలని డిమాండ్ చేయాలని అన్నారు. జంతు వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్‌కు అధికారం ఉందని, కాలుష్య నియంత్రణ బోర్డుతో సహా అన్ని రకాల అనుమతులు పొందిన తర్వాత దీనిని ప్రారంభించామని యూనిట్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అభిషేక్ గౌడ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ముగ్గురు వ్యక్తులను నియమిస్తారు. వ్యర్థాలను సేకరించి అధునాతన యంత్రాలతో ప్రాసెస్ చేస్తామని, కాబట్టి పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, రెండు పార్టీల నాయకులు, అధికారులు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు, సభ్యులు, బనా సంస్థ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎస్సైగా కమలాకర్‌కు ప్రశంస పత్రం

**ములుగు, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లాలోని పస్రా ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కమలాకర్‌కు ఉత్తమ ఎస్ఐ ప్రశంస పత్రం పాటు రివార్డును ములుగు ఎస్పి శబరిష్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం రివార్డు అందుకున్నారు ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ నేర పరిశోధనలు అత్యుత్తమ ప్రతిభ కనపరచి నేరాలను చాకచక్యంగా పరిష్కరించినందున విధులను గుర్తించి నగదు బహుమతి రివార్డులు అందజేయడం జరిగిందన్నారు గంజాయి దొంగతనాలు నియంత్రణ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం పశువుల అక్రమ రవాణా అడ్డుకోవడం వీడియోస్ రైస్ అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు రివార్డు అందుకున్న ఎస్సై కమలాకర్ కు డిఎస్పి రవీందర్ సిఐ దయాకర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు స్థానికులు అభినందనలు తెలిపారు.



# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి

**రానున్న రెండు రోజులపాటు వర్షసూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**పెండింగ్ కేసుల పరిష్కారం పట్ల పోలీస్అధికారులు మరింత చొరువ చూపాలి**

**పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకాన్ ఐపీఎస్**

**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

బుధవారం నుండి ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలను జిల్లా లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా గత నెలలో జిల్లా లో పోలీస్ స్టేషన్‌ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు, ఆయా కేసులలో అధికారులు చెందించిన పురోగతి నీ పరిశీలించారు. నేర సమీక్షాలో భాగంగా రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గంజాయి రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామలలో చిన్న చిన్న గొడవలు అయినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకోవడం ద్వారా వాటి పలితంగా జరిగే పెద్ద నేరాలను జరుగకుండా ఆపగలగవచ్చు అని అన్నారు. పోలీస్ స్టేషన్‌ల పరిధిలో బీట్ సిస్టం ను మరింత మెరుగుపరచాలని, లాక్ వేయబడిన ఇండ్లను ముందుగా గుర్తించి నైట్ బీట్‌లో అలాంటి ఇండ్ల పై దృష్టి పెట్టి ప్రాపర్టీ నేరాలు జరుగకుండా చూడాలని అన్నారు. నమోదు అయినా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. షీ టీం ద్వారా ఈవ్ టిజింగ్ వంటివి జరుగకుండా అరికట్టాలని అన్నారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై మరింత అవగాహన పెంచాలని, సైబర్ వారియర్స్ కు రోజు తగిన సూచనలు ఇస్తూ సైబర్ బాధితులకు హెల్ప్ చేసిన అమౌంట్ రిఫండ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయా కేసులలో పెండింగ్ వారెంట్‌లను అమలు చేయాలని, సూచించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి. ఎస్పీ లు తిరుపతి రావు, క్రిష్ణ కిషోర్ , శ్రీనివాస్ ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డి సి ఆర్ బి సీఐ,మరియు ఇతర సీఐ లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ అర్బీ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.






# అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి





**అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి పోషణలోపం కలిగిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనుల పురోగతి, చిన్నారుల విద్య ఆరోగ్యంపై అధికారులతో సమీక్ష అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర పనుల గురించిన వివరాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు మంజూరై ఇంకా మొదలు పెట్టని కేంద్రాలలో వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈజీఎస్ పథకం కింద కొత్త భవనాల నిర్మాణాలు మొదలుపెట్టనిచోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. వరద నష్టం కారణంగా అంగన్వాడి కేంద్రాల భవన మరమ్మత్తు పనులు మంజూరైన కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, సీడీపీవోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులు, ఆయా సెక్టార్ల పరిధిలో ప్రయివేట్ పాఠశాలల్లో ప్రీ స్కూల్ చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉండే చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్నారులు బరువు పెరగడానికి ఎలాంటి సదుపాయాలను కల్పిస్తున్నారు, తదితర వివరాలను డిడబ్ల్యువో, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన మూడు నెలల పూర్తి సమాచారంపై నివేదికను అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవల రికార్డుల నిర్వహణ సరిగ్గా నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు. ఈసీసీ ఈ విధానంలో సిలబస్, టైం టేబుల్ ను అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతినెల సామ్, మామ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బాలింతలకు ఆరు నెలల వరకు ఐరన్ ఫోలిక్ మాత్రాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా తప్పనిసరిగా అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అంగన్వాడి కేంద్రాల పనితీరును తెలియజేసే విధంగా గ్రేడింగ్ ఇవ్వాలన్నారు. లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ తో వైద్య సేవలను అందించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా ప్రీ స్కూల్ చిన్నారుల అభివృద్ధి పరిశీలన చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సిడిపిఓలు విశ్వజా, స్వాతి, స్వరూప, పోషన్ అభియాన్ అధికారులు, సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# సాయుధ దళ కార్యాలయం తనిఖీ చేసిన ములుగు జిల్లా ఎస్పీ

**ములుగు, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయాన్ని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ వార్షిక తనిఖీలలో భాగంగా కార్యాలయాన్ని తనిఖీ చేశారు ఎస్పీ మొదటగా సాగిద బలగాల గౌరవ వందనం స్వీకరించారు అనంతరం సాయుధ గల కార్యాలయం పరిసరాలను వాటి పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు అధికారులందరినీ పిలిచి వారు నిర్వర్తిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు వివిధ కార్యాలయాల రికార్డులను పరిశీలించి ఆయా కార్యాలయాలలో పని చేసే అధికారులను సిబ్బందిని ఎప్పటికప్పుడు రికార్డులను పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు బీడీ టీం కార్యాలయాన్ని సందర్శించి జిల్లాల్లో ఉన్న అత్యాధునిక పరికరాల గురించి వాటి పనితీరును గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో అడిషనల్ ఎస్పీ సదానందం ఆర్ ఐ లు స్వామి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ములుగు ఎస్పి

**ములుగు, జై భీమ్ న్యూస్**






ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శబరిష్ నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్ సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని వారి వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు వినాయక చవితి సందర్భంగా జిల్లాలో విగ్రహాలు ప్రతిష్టించే ప్రతి ఒక్కరు కూడా ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొనేల చూడాలని అన్నారు విగ్రహాల ఏర్పాటు అనంతరం వాటిని జియో టాగింగ్ చేయాలని సూచించారు మండపాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని రోడ్డు ప్రమాదాలను నివారించే తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు యువత ఆన్లైన్ బెట్టింగ్ వల్ల పడిపోయి మోసపోకుండా పోలీస్ స్టేషన్‌ల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ.ఎస్.పి శివం ఉపాధ్యాయ ములుగు డిఎస్పి రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలలో డిజె సౌండ్ నిషేధం

**రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్**




**జై భీమ్ న్యూస్, రాయపర్తి**

గణపతి నవరాత్రి ఉత్సవాలలో సౌండ్ సిస్టం డీజే లు నిషేధమని పోలీసుల ఆదేశాలను తిరస్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై ముత్యం రాజేందర్ అన్నారు రాయపర్తి మండలంలోని సౌండ్ సిస్టం డీజే ఆపరేటర్స్ లతో మంగళవారం రాయపర్తి పోలీస్ స్టేషన్ లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ రాబోవు గణపతి నవరాత్రి ఉత్సవాలలో సౌండ్ సిస్టం డీజే ఎట్టి పరిస్థితుల్లో కూడా పెట్టకూడదని అన్నారు అధిక సౌండ్ పెట్టడం వల్ల మనుషుల ప్రాణాలకు ప్రమాదాలు సంభవిస్తాయని యువత తాగిన మత్తులో ఎవరు మాట వినక గొడవలు జరుగుతున్నాయని తెలిపారు ఒకవేళ పెట్టిన యెడల కేసులు నమోదు చేస్తానని హెచ్చరించడం జరిగింది.

# వినాయక మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్సై కమలాకర్

**పస్రా, జై భీమ్ న్యూస్**



గోవిందరావుపేట మండలంలో 27 తారీకు నుండి ప్రారంభం కాబోతున్న వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక చవితి మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. ఎస్సై మాట్లాడుతూ గోవిందరావుపేట మండలంలో ప్రతి గ్రామంలో వినాయక మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాల దగ్గర ఎలాంటి మత ఘర్షణలు గాని అల్లర్లు గాని జరగకుండా ప్రత్యేకమైన శ్రద్ధ మండపాలు నిర్వహించే వ్యక్తులే చూసుకోవాలని, పెద్దపెద్ద స్పీకర్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది గురి చేయరాదని, ప్రశాంత వాతావరణం లో వినాయక చవితి పండగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గవర్నర్లకు విచక్షణాధికారం

న్యూఢిల్లీ : గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్ధీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్




అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు భీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

## మిరాయ్ సినిమా మరో వారం వాయిదా

హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.




# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి




క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పూ లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.

# చిత్రనిర్మాణరంగంలోకి జయం రవి

### రవిమోహన్ స్టూడియోస్ నిర్మాణ సంస్థకు శ్రీకారం

ఒకవైపు మాజీ భార్య ఆర్తితో విడాకుల వివాదంతో వార్తల్లో నిలుస్తునే.. మరోవైపు తన కెరీర్‌లో కీలక ముందడుగు వేశాడు నటుడు జయం రవి (రవి మోహన్). తాజాగా ఈ నటుడు 'రవిమోహన్ స్టూడియోస్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించాడు. చెన్నైలో ఈ వేడుక ఘనంగా జరుగగా.. ఈ ఈవెంట్‌కి రవి తన ప్రేయసి కెన్నిషాతో కలిసి వచ్చి ఘనంగా ప్రారంభించారు. ఇక ఈ వేడుకకు.. ముఖ్య అతిథులుగా కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, తమిళ హీరోలు కార్తీతో పాటు-, శివకార్తికేయన్ సూర్య, అథర్వ, జెనీలియా, రితేష్ దేశ్‌ముఖ్, దర్శకురాలు సుధా కొంగరతో పాటు- పలువురు స్టార్ సెలబ్రిటీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మించబోయే తొలి రెండు సినిమాలను కూడా ప్రకటించారు. అందులో మొదటి సినిమాలో రవి మోహన్ హీరోగా కార్తీక్ యోగి దర్శకత్వంలో తెరకెక్కబోతుంది. సూర్య ఈ సినిమాలో కీలక పాత్ర పోషించనున్నాడు. ఇక రెండవ సినిమాలో హాస్య నటుడు యోగిబాబు లీడ్ లో రాబోతోంది. ఈ సినిమాను స్వయంగా రవి మోహన్ దర్శకత్వం వహించబోతున్నాడు.



# వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం



టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.